గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 11-07-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-07-11 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-07-12 | 2023-07-13 | 2023-07-14 | 2023-07-15 | 2023-07-16 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 2.0 | 2.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 34.2 | 34.4 | 33.4 | 33.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.5 | 24.8 | 24.2 | 23.9 | 25.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 75 | 73 | 76 | 70 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 56 | 52 | 59 | 64 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 5 | 6 | 7 | 5 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 250 | 280 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 5 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం రాగి, కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు కిలో విత్తనానికి 2 గ్రా. కర్బండిజమ్ (లేదా) 3 గ్రా. మాంకోజెబ్ తో కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జూలై మొదటి పక్షం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి. • ప్రస్తుతం నారుమడులు మరియు పిలక దశలో వున్న వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు తప్పనిసరిగా రాక్సిల్ 1 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | మొక్కలు పడేలా విత్తుకోవాలి.రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| కంది | • ప్రస్తుతం జిల్లాలో వర్షం పడిన ప్రాంతాలలో కంది విత్తేందుకు అనువైన సమయం కనుక రైతులు ఎల్.ఆర్.జి.30, ఎల్.ఆర్.జి.41, టి.ఆర్.జి.22 వంటి రకాలను ఎన్నుకొని ఏక పంటగా గాని (ఎకరాకు 4-5 కిలోల విత్తనం) లేక వేరుశనగలో 7:1 నిష్పత్తిలో అంతర పంటగా గని వేసుకొనుటకు సిద్ధం చేసుకుని సరిపడు వర్షం పడి నేలలో తేమ ఉన్నప్పుడు విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా మంకోజెబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |